# "నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడి"

*"నేను మీకు అప్పగించినదానిని ప్రభువువలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి – యిది మీకొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనినిచేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని – యీ పాత్ర నా రక్తమువలననైన క్రొత్త నిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1 కొరింథీయులకు 11:23-26).*

శాశ్వతముగా కొనసాగునట్లు యేసు తన శిష్యుల మధ్య ప్రభువు రాత్రి భోజనమును స్థాపించాడు, రాత్రిభోజనపు జ్ఞాపకము చేసికొను స్వభావమును పదేపదే చెప్పుటవలన దానిని నొక్కి చెప్పాడు. రెండవసారి – రొట్టెకొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించిన తరువాత మరియు ద్రాక్షారసము కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించిన తరువాత – "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి" అని వారికి బోధించాడు.

"జ్ఞాపకముచేయుట" అను వాక్య భాగముతో, ప్రభువురాత్రి భోజనము యొక్క మూడు లక్షణములను సూచించుట ద్వారా ఆయన అపొస్తలులకు జ్ఞాపకము చేశాడు. నిరంతరము ఆచరించుటను సూచించాడు. వారు దానిలోనిది తీసుకొనునప్పుడు – అనగా, ప్రతి ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనునప్పుడు – వారు ఆయనను జ్ఞాపకము చేసికొనవలసియుండెను. రెండవది, ప్రభువు రాత్రి భోజనపు కేంద్రీకరణను ఆయన గుర్తించాడు. అది ఆయనను గౌరవించుటకై యుండెను: "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి" (1 కొరింథీయులకు 11:24; నొక్కి చెప్పింది నాది). మూడవ లక్షణము, దానియొక్క వెనుకవైపును కేంద్రీకరించుటైయుండెను. అది వెనుకకు చూచుట అను అర్థమై ఉండెను.

హెబ్రీయులకు 10:1-3 ఉపయోగించిన పదము "జ్ఞాపకము" పాత నిబంధన బలులకు సంబంధిచినది. ధర్మశాస్త్రము, "రాబోవుచున్న మేలుల ఛాయగలదియేగాని ఆ వస్తువుల నిజస్వరూము గలది కాదు" గనుక, ఏటేట ఎడతెగకుండ అర్పించు బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయనేరవు. అలాగు చేయనియెడల సేవించువారొక్కసారే పరిశుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా? కాని ఆ బలులలో [*"జ్ఞాపకముచేసికొనుట"*; KJV] "యేటేట పాప *జ్ఞాప్తి*" ఉన్నది (హెబ్రీయులకు 10:1-3; నొక్కి చెప్పింది నాది).

పాత నిబంధన బలులు "జ్ఞాపకమును" ఏర్పరచినవి. ఆ బలుల ఆరాధకులు చేసిన పాపములను జ్ఞాపకమునకు తెచ్చుచుండెను. ప్రభువు రాత్రిభోజనము విషయములో కూడ యిది సత్యం. ప్రభువు రాత్రిభోజనములో పాల్గొనుట ప్రభువైన యేసును జ్ఞాపకముచేసుకొనుటకు మార్గమును, అవకాశమును కల్పిస్తుంది.

ప్రభువు రాత్రి భోజనము యేసుని "జ్ఞాపకం" చేసుకొనుటకు ఎలాగు మనముందు

ఉంచబడిందో ఆచరించుట ద్వార ప్రభువు రాత్రి భోజనపు లక్షణములను ధ్యానించుదాం.

## ఆయన ఏమి చేశాడు

*మనము పాల్గొనునప్పుడు, ఆయన ఏమిచేశాడో దానివైపు మన మనస్సులు వెనుకకు వెళ్ళాలి.* ఇది ప్రభువు రాత్రిభోజనపు చారిత్రాత్మక విషయం. నిజముగా యేసునకు ఏమి జరిగెనో మన హృదయములో తలంచుదాం. మనము లేఖనపు బింబములో శోధన, కొరడాలతో కొట్టు, సిలువయొద్దకు ప్రయాణము, సిలువపై ఆరు గంటల బాధ, మరియు సిలువవేయుటకు సంబంధించియున్న అన్ని సంఘటనలను చూస్తాము.

చరిత్రలో క్రైస్తవ్యము దాని మూలాలను కల్గియుంది - వాస్తవ జీవితంలో, మరణము మరియు క్రీస్తు పునరుత్థానంలో ఉంది. ఏ ఇతర మతము ఈ రకమైన చారిత్రిక మూలమును దాని ఉనికికి వాదించలేదు.

## ఆయన ఎలా దానిని చేశాడు

*ఈ ప్రభువు రాత్రి భోజనములో ఆయన ఏమి చేశాడో దానిని ఆయన ఎలా చేశాడో దాని వైపునకు మన మనస్సులు వెళ్ళాలి.* ఇది రాత్రి భోజనము గురించిన దైవిక విషయం. ఇది కేవలము మరణము కాదు, కాని దేవుని కుమారుని మరణమైయుండెను.

ఆయన ఎలా చనిపోయాడో దానిని జ్ఞాపకం చేసుకోకుండా ఎవరు గంభీరముగా ఆయన మరణమును ధ్యానించలేరు. పౌలు యేసును గురించి యిలా చెప్పాడు, "ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను" (1 పేతురు 2:22, 23). మనము మన ప్రభువు సిలువ మరణమును లేఖనపు చిత్తరువులో చూచుచున్నప్పుడు, మూడు వ్యతిరేకమైనవి, ఒక భావార్థకమనేది మనకు కన్పిస్తుంది: ఆయన పాపము చేయలేదు, ఆయన పగతీర్చుకోలేదు మరియు బెదిరించలేదు, కాని దేవునికి తన్నుతాను అప్పగించుకున్నాడు.

యేసు సిలువ మరణం గురించిన అవలోకనము ఎల్లప్పుడు ఒక ముగింపుకు తెస్తుంది: "నేను దేవుని కుమారుడు మరణించుటను చూస్తున్నాను!" ప్రతి ప్రభువు దినమున మనం శతాధిపతి నిలిచియున్న స్థానములో నిలిచియుంటాం. మనము క్రీస్తును సిలువ వేశామని మనకు తెలుసు: కాని, తన రక్తపాతపు విషయపు వైఖరియంతటని చూచిన తరువాత, మనము ఆయన వైపుచూచి మరియు యిలా ప్రకటిస్తాము, "ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడైయుండెను" (లూకా 23:47); "నిజముగా ఆయన దేవుని కుమారుడై ఉండెను" (మత్తయి 27:54); "యోహాను రక్తము సంబంధించిన సాక్ష్యము తెలిపాడు" (1 యోహాను 5:8); సాక్ష్యములో భాగముగా రక్తము యేసు శీలమును, పరలోకపు శీలమును ఆయన ప్రత్యక్షపరచాడు.

## ఆయన దానిని ఎందుకు చేశాడు

*మనము బల్ల యొద్ద కూర్చున్నప్పుడు, యేసు తానుచేసినది ఎందుకు చేశాడని మనమనస్సులు వెనుకకు వెళ్ళతాయి.* ఇది ప్రభువు రాత్రి భోజనములో సహవాస భాగం.

మనము మన ప్రభువుతో కూర్చుండి మరియు ఆయన మనకొరకు ఎలా చనిపోయాడో జ్ఞాపకము చేసుకుంటాము.

ప్రభువు రాత్రి భోజన వివరణలో యేసు రెండుసార్లు "మీకొరకు" అని చెప్పాడు (లూకా 22:19, 20). ఆయన శరీరమును "మీ కొరకు యిచ్చాడు" మరియు గిన్నె "మీకొరకు చిందింపబడెను" అని చెప్పాడు. ఆయన శ్రమలు ఘోరమైనవి; ఆ శ్రమలు మన నిమిత్తమే. పాపముల విషయములో దేవుని నీతిని జరిగించుటకు ఆయన చనిపోయాడు, కాని ఆయన చేసిన పాపములకు ధర్మశాస్త్ర విధిని నెరవేర్చుటకు మరణించలేదు. ఆయన మనకొరకు శిక్షింపబడ్డాడు, మనకొరకు అపహసింపబడ్డాడు, మనకొరకు ఉమ్మివేయబడ్డాడు, మనకొరకు సిలువకు మేకులతో కొట్టబడ్డాడు, మరియు మనకొరకు దేవునిచేత విడువబడ్డాడు; చివరిగా మనకొరకు చనిపోయాడు.

మన ప్రభువు మరణపు సాయంకాలమును, యేసు ఈ జ్ఞాపకము చేసుకోవలసిన మాటలు పలికాడు: "నన్ను జ్ఞాపకముచేసికొనుటకు దీనిని చేయుడి." "జ్ఞాపకము" అను పదము విశాల భావమును కల్గియున్నది, క్రైస్తవులందరు కలిసి వారంలో మొదటి దినమున యేసు మరణమును జ్ఞాపకము చేసుకుంటారు (అపొస్తలుల కార్యములు 20:7). ఆ పదము దూరమును కూడ కల్గియున్నది, ప్రభువు అనుచరులు వెనుకకు వెళ్ళాలి – రెండువేల సంవత్సరములు వెనుకకు – యేసు భూసంబంధమైన జీవితము మరియు మరణము దగ్గరకు వెళ్ళాలి. "జ్ఞాపకము" సహవాసమును కల్గియున్నది, కనుక ఈ ప్రభువు రాత్రి భోజనములో క్రైస్తవులు యేసుతో అన్యోన్యతను కల్గియుంటారు. ఆయన తన అపొస్తలులతో యిలా చెప్పాడు, "నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాను" (మత్తయి 26:29). ఆ పదము ఎడతెగకుండ చేయుటను కల్గియున్నది, క్రైస్తవులు బల్లయొద్ద ప్రతివారము కూర్చుని మరియు యేసు వచ్చువరకు అలా చేస్తారు. ఒక విధంగా, బల్లలో పాల్గొనుట వారికి జీవము అందించబడుతుంది. ఈ పదము పవిత్రతను కూడ కల్గియున్నది, క్రైస్తవులకు ప్రభువు రాత్రి భోజనము ద్వారా జ్ఞాపకము చేసుకొనుట అన్నికాలములలో అత్యంత పవిత్రమైన సంగతి మరియు చరిత్రంతటిలో పవిత్రమైన సంగతి, యేసు మరణము.

## ముగింపు

లోకము అర్థము చేసికోలేని రూపంలో ప్రతి ప్రభువు దినమున మనమందరము ఏకముగా కలుద్దాం – ఒక కుటుంబముగా ఐక్యతతో క్రీస్తు భోజనము చుట్టూ ఏకమౌదాము. ఆయన భోజనము ద్వారా, యేసు మీద మాత్రము కేంద్రీకరించు లోతైన ఏకాగ్రతలోనికి ప్రవేశించుదాము. ప్రత్యేకమైన మరియు ఏకైకమైన సహవాసముతో దేవుని కుమారుని ఆయన ఏమిచేశాడో దానిని జ్ఞాపకము చేసుకుందాము, ఆయన ఎలా చేశాడో, మరియు ఏమి చేశాడో, ఎందుకు చేశాడో జ్ఞాపకము చేసుకుందాము.

---

*"ఇది మీకొరకు ఇయ్యబడుచున్న నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను … ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలనైన క్రొత్త నిబంధన" (లూకా 22:19, 20).*